తెలంగాణ TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 165 గురువారం 18 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5


## తెలంగాణ మోడల్‌ను

# దేశం అనుసరించేలా ఉండాలి

### తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈదేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. నేడు సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం బుధవారం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమ్మావేశంలో మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు హాజరయ్యారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, రాం చంద్రు నాయక్ పాల్గొన్నారు. ప్రభుత్వం నేడు(గురువారం) రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో

## రేషన్ కార్డులు లేని ఆరు లక్షల

# కుటుంబాలకూ మాఫీ

- ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి
- ఇచ్చిన హామీ మేరకు ఆగస్ట్ 15 లోగా రుణమాఫీ ప్రక్రియ పూర్తి
- రూపాయి..రూపాయి పోగుచేసి రుణమాఫీ అమలు చేస్తున్నాం
- 7లక్షల కోట్ల అప్పునెత్తిన పెట్టినా...హామీల అమలుకు కృషి
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణలో రైతు రుణ మాఫీపై హాట్ హాట్ గా చర్చ జరుగుతున్న వేళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రేషన్ కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ అందిస్తామని ప్రకటించారు. ఆగస్టు దాటకుండానే

2లో

## పార్టీ మారిన వారిని

# మాజీలు చేసే వరకు నిద్రపోము

- అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్లి కొట్లాడుతాం
- రాజశేఖర్ రెడ్డి కూడా టీఆర్ఎస్ ఖాళీ అన్నాడు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



సంగారెడ్డి,జూలై17తెలంగాణ ముచ్చట్లు : పార్టీ మారిన ఎమ్మెల్యేలను మాజీలు చేసే వరకు నిద్రపోమని బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు వెళతామన్నారు . వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మా ఎమ్మెల్యేలను గుంజుకున్నడు.. పార్టీ పని అయిపోయింది అన్నరు..అన్నవాళ్లే కాలగర్భంలో కలిసిపోయారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఏం తక్కువ చేసినం.. ఎందుకు కాంగ్రెస్ లోకి పోయిండు అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటే కష్టాలు వస్తాయని.. భయపడి పార్టీ మారాడు అని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గానికి ఏది అడిగితే అది మంజూరు చేశామన్నారు. నిధుల వరద పారించామన్నారు. మహిపాల్ రెడ్డి పార్టీ మారినా బీఆర్ ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. నియోజకవర్గానికి నేను అండగా ఉంటానన్నారు హరీష్ రావు. ఎమ్మెల్యే పార్టీ

2లో

# చురుకుగా మహా గణపతి పనులు

### ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



హైదరాబాద్,జూలై17తెలంగాణ ముచ్చట్లు : ఖైరతాబాద్ మహా గణపతి పనులు చురుకుగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. ఈ ఏడాది గణేశ్ నవరాత్రులను వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ రోజు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మహా గణపతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితికి స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారని తెలిపారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. రెండు కమిటీ ఆలోచనలను పరిగణలోకి తీసుకున్నామన్నారు. అందరూ

2లో

## భారీగా గంజాయి పట్టివేత

### ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

నల్లగొండ,జూలై17తెలంగాణ ముచ్చట్లు :అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 73.825 కేజీల గంజాయి, 5 సెల్ ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి గుండా గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు కొర్లపహాడ్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేసినట్లు తెలిపారు.

2లో

## గందరగోళంగా

# రుణమాఫీ గైడ్‌లైన్స్

### మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




హైదరాబాద్,జూలై17తెలంగాణ ముచ్చట్లు : రుణమాఫీపై గైడ్‌లైన్స్ గందరగోళంగా ఉన్నాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీకి ఇన్ని ఆంక్షలు ఎందుకు పెట్టారని నిలదీశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఒకే విడతలో రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. రైతులందరికీ అందరికీ ఒకే విడతలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీపై రేవంత్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. కరోనా విపత్తులోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన విషయాన్ని

2లో

# నీతి ఆయోగ్‌లోకి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,జూలై17తెలంగాణ ముచ్చట్లు : నీతి అయోగ్ ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు నియమితులయ్యారు. కేంద్రంలో కొత్త మంత్రివర్గం ఏర్పడిన నేపథ్యంలో నీతి అయోగ్ కూర్చును సవరించారు. ఎక్స్ అఫీషియో సభ్యుల జాబితాలో కొత్త వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను చేర్చారు. ప్రత్యేక ఆహ్వానితుల జాబితాలో మంత్రులు జేపీ నడ్డా (వైద్య ఆరోగ్యం), కింజరాపు రామ్మోహన్ నాయుడు (పౌర

2లో

## ముగ్గురిని బలిగొన్న ఈత సరదా

- ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం

సూర్యాపేట, తెలంగాణ ముచ్చట్లు : సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఈత సరదా ముగ్గురు ప్రాణాలను బలి తీసుకుంది. క్వారీ గుంతలో ఈతకు వెళ్లిన ముగ్గురు మృతి చెందారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతులు శావల్య రాజు (45) అతడి కూతురు శ్రావల్య ఉష (12),శ్రీపాల్ రెడ్డి (40 )గా గుర్తించారు. మృతులు హైదరాబాద్ నుంచి బంధువుల ఇంటికి వచ్చి స్థానిక క్రషర్ గుంతల్లో ఈతకు వెళ్లినట్లు సమాచారం. చుట్టుపు చూపుగా వచ్చి ఒకేసారి ముగ్గురు మృత్యువాత పడటంతో

2లో

## కుక్కల దాడిలో రెండేళ్ల బాలుడి మృతిపై

# సీఎం రేవంత్ స్పందన



హైదరాబాద్, జూలై 17: నగరంలోని జవహర్ నగర్‌లో వీధి కుక్కల దాడి రెండేళ్ల బాలుడి మృతి ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. బాలుడి మృతిపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని

2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
గురువారం 18 -07- 2024


# సంపాదకీయం

## కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ !

ఒక్కో హామీని నెరవేర్చుకుంటూ వెళుతున్న కారణంగా కాంగ్రెస్ మెల్లగా పట్టాలకు ఎక్కుతోంది. కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ వస్తోంది. ఒక్కో హామీని నెరవేర్చే క్రమంలో అత్యంత ముఖ్యమైన రుణమాఫీని ఎట్టకేలకు పట్టాలకు ఎక్కిస్తున్నారు. అలాగే మిగతా హామీలకు కూడా గ్యారెంటీ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే అంతర్గ శతృత్వం లేకుండా మంత్రులంతా కలసి నడుస్తున్నారు. అభివృద్ది సంక్షేమం సమపాళ్లుగా ముందుకు సాగుతున్నారు. రైతురణమాఫీ కీలక అడుగుగా భావించాలి. లక్ష వరకు రుణాలకు నేడు ఖాతాల్లో జమ కానున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రుణమామి నెరవేరలేదు. పదేళ్ల పాటు డొల్ల మాటలతో, మసిపూసి మారేడుకాయ చేశారు. అయినా ఒక్కో అవినీతి బయటపడుతున్న కొద్దీ కాంగ్రెస్‌పై ఎదురుదాడి తో తమ అవినీతి, అక్రమాలను, బంధుప్రీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఏపని చేసినా విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఇకపోతే రుణమాఫీకి స్పష్టమైన విధానాలు ప్రకటించారు. రతుభరోసా విషయంలో కూడా స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. రైతురుణ మాఫీ విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్న సిఎంగా రేవంత్ ముందుంటారు. అందులోనూ అర్హులకే రుణమాఫీ ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయం. పంట రుణాల మాఫీ విషయంలో రేషన్‌కార్డు నిబంధనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగానే రూ.2లక్షల రుణమాఫీ ఉంటుందని వెల్లడిం చారు. కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లు చెప్పారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు తొలుత రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు.సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. రుణమాఫీ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. అయితే తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్టు ప్రకటించటంతో విపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రమాణికంగా రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపింది. అయితే..రుణమాఫీ మార్గదర్శకాల విడుదల అనంతరం రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.. షరతుల్లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇదేంటంటూ అటు బీఆర్ఎస్ ..ఇటు బీజేపీ .. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నాయి.. రైతులను రెచ్చగొడుతున్నాయని.. అర్హులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని అధికార పార్టీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ సైతం క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడిచింది. ఇదిలావుంటే రుణమాఫీ మార్గదర్శకాలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఆంక్షల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని.. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడం సరికాదంటూ పేర్కొంది. షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని.. పీఎం కిసాన్ నిబంధనలు వర్తింపుతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ రూల్స్‌తో సగం మంది రైతులకే మాఫీ జరుగుతుందన్నారు. రైతుల సంఖ్యను కుదించడమే..ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోందని అన్నారు. మొత్తంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పక్కాగా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. బిఆర్ఎస్ లాగా డంబాచారాలకు పోవడం లేదు. అదేపనిగా ప్రచారాంతో పక్కదారి పట్టించే ప్రయత్నాలు సాగడం లేదు. ఈ ÷-రమంలో బిఆర్ఎస్ డొల్ల బయటపడడంతో ఎ మ్మెల్యేలు కూడా ఇక పార్టీలో ఉండి లాభం లేదన్న రీతిలొఓ ఆలోచన చేస్తున్నారు. అందుకే బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు ఒకకొక్కరుగా అధికార కాంగ్రెస్‌లోకి జారుకుంటున్నారు. దీంతో ఆ పార్టీ తట్టుకోలేక పోతున్నది. ఉన్న నలుగురు రాజ్యసభ ఎంపిలను కూడా బిజెపికి అప్పగించే పనిలో బిఆర్ఎస్ ఉన్నట్లు వార్తలు గుప్పుమంటు న్నాయి. అవసరాల కోసం బిఆర్ఎస్ ఏమైనా చేస్తుందనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరం లేదు. ఇకపోతే తెలంగాణ కాంగ్రెస్ చేరికలతో కళకళలాడుతోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారిగా పార్టీకి ఎనలేని జోష్ వచ్చింది.. మునుపటిలా కొట్లాటల్లేవ్.. నేతలంతా ఒక్కటై కలిసిమెలిసి.. ఎట్టి పరిస్థితుల్లో కేసీఆర్‌ను,బిఆర్ఎస్‌ను ఎదగకుండా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారు.

## నీతి ఆయోగ్‌లోకి రామ్మోహన్ నాయుడు

విమానయానం), హెచ్‌డీ కుమారస్వామి (ఉక్కు, భారీ పరిశ్రమలు), జితన్‌రాం మాంఝీ (ఎంఎస్‌ఎంఈ), రాజీవ్ రంజన్ సింగ్ (పంజాయతీరాజ్, పశుసంవర్ధకం), జూయెల్ ఓరం (గిరిజన వ్యవహారాలు), అన్నపూర్ణాదేవి (మహిళా శిశు సంక్షేమం), చిరాగ్ పాశ్వాన్ (ఆహారశుద్ధి పరిశ్రమలు) ను చేర్చారు.

## కుక్కల దాడిలో రెండేళ్ల బాలుడి మృతిపై సీఎం రేవంత్ స్పందన

ఆదేశించారు.పసి కందులు, చిన్నారులపై ప్రతి ఏటా వీధి కుక్కల దాడులకు వాతావరణ పరిస్థితులా, లేక సీజనల్ కారణాల అనే అంశంపై అధ్యయనానికి పశు వైద్యులు, బ్లూ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని చెప్పారు. వీధి కుక్కలకు టీకాలు వేయటం, లేదా ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించాలని అధికారులకు రేవంత్ సూచించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కలు దాడులు చేస్తే తక్షణం అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యా రోగ్య శాఖను సీఎం ఆదేశించారు. ఇలాంటి సంఘటనలను నివారించడానికి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని బస్తీలు, కాలనీలు, సంబంధిత వార్డు కమిటీల సహకారం తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ, మున్సిపల్ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలి

నిర్ణయం తీసుకున్నారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం కాసేపటి క్రితమే ప్రారంభమైంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. పీసీసీ చీఫ్ రేవంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాకి పలు కీలక విషయాలు వెల్లడించారు.ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పామని చెప్పిన దాని కంటే ముందే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ చేస్తామని చెబితే ఇది అసాధ్యమని చాలామంది అన్నారని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమని నిరూపించామని అన్నారు. రేపు సాయంత్రం రైతుల ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పితే చట్టమేనని ఉద్ఘాటించారు. సోనియా గాంధీ కుటుంబం గౌరవం కాపాడాలని అన్నారు. దేశానికి ఆదర్శ పాలన మనం ఎందుకు చేయకూడదని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ లోపల మరో లక్ష వేస్తామని ప్రకటించారు. వ్యవసాయం దండగకాదుపండుగఅని వివరించారు. రైతులకు రుణమాఫీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.పాస్ పుస్తకం ఉన్న అందరికీ రైతు రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. మాల్యా, నీరవ్ మోదీ లాంటి వారు వేల కోట్ల అప్పుల ఉన్న ఏం చేయలేరని రైతులను మాత్రమే ఇబ్బందులు పెడతారని అన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చేప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని వివరించారు. రుణమాఫీపై గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రచారం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఓట్లు అడగడానికి గ్రామాలకు వెళ్లామని. ఇప్పుడు రుణ మాఫీ చేశామని గ్రామాల్లో చెప్పాలని అన్నారు. రుణమాఫీపై జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు రుణమాఫీపై నేషనల్ మీడియాలో చెప్పాలన్నారు. భారత దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని తెలంగాణ ప్రభుత్వం చేసిందని ఉద్ఘటించారు. రుణమాఫీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ కాదని. ఇది రాహుల్ గాంధీ హామీ అని వివరించారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఆరోగ్యం శ్రీ ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నామని తెలిపారు. రేపు రైతు బంధు గురించి 20 సంవత్సరాలు చెప్పు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## చురుకుగా మహా గణపతి పనులు

ఉత్సవ కమిటీ సభ్యులేనని దానం నాగేందర్‌అన్నారు.కులమతాలకుఅతీతంగాఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. రాబోయే రోజుల్లో గిన్నిస్ రికార్డ్స్‌లోకి ఎక్కబోతున్నామని.. దీనిని బాధ్యతగా భావించి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మా మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని తెలిపారు. అడ్‌హాక్ పేరుతో ఖైరతాబాద్ గణెళిష్ కొత్త ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. డొనేషన్స్ నుంచి వచ్చే డబ్బును రోజూ డిస్‌ప్లే చేస్తామన్నారు. విద్యా, ఆర్థిక స్థోమత లేని వారికీ సహాయం అందిస్తామన్నారు. మల్టి పర్పస్ కమ్యూనిటి హాల్ కట్టబోతున్నా మని దానం నాగేందర్ వెల్లడించారు. ఇక్కడ ఖైరతాబాద్ వాసులు నామినల్ ఫీ కట్టి హాల్‌ను వినియోగించు కునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అడహాక్ కమిటీకి తాను అధ్యక్షుడిగానూ.. రాజ్ కుమార్ చైర్మన్ గానూ ఉంటారని తెలిపారు. అడ్ హాక్ ఉత్సవ్ కమిటీలో 100 మంది సభ్యులు ఉంటారని తెలిపారు. కమిటీ సభ్యులకు ఐడి కార్డు ఉంటుందని వెల్లడించారు. ఉత్సవ కమిటీ సభ్యులంతా సమానమేనన్నారు. ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ్ కమిటీ , శ్రీ గణెళిష్ ఉత్సవ్ కమిటీ మధ్య విభేదాల నేపథ్యంలో అడ్ హాక్ పేరుతో కొత్త కమిటీ ఏర్పాటు చేశామని దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఇక ఖైరతాబాద్ గణెళిషుని వద్ద ప్రతి రోజూ ప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు. పోలీసులు, మీడియా వలంటీర్స్‌కు భోజనాలను ఏర్పాటు చేస్తామన్నారు. బోనాల ఫెస్టివల్ తర్వాత ధూప దీపాలకు నోచుకోని అన్ని టెంపుల్స్‌కి కమిటీలు ఏర్పాటు చేయబోతున్నామని దానం నాగేందర్ వెల్లడించారు.

## పార్టీ మారిన వారిని మాజీలు చేసే వరకు నిద్రపోము

మారితే రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారు... ఇప్పుడు మాతర్ం ఆయనే ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యేలకు కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. రుణమాఫీ పై జీవోను వెంటనే మార్చాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మాటల్లోనే పాస్ బుక్ ప్రకారం అని అంటున్నారు. కానీ జీవోల్లో మాత్రం తెల్ల రేషన్ కార్డు నిబంధన అంటున్నారు. రుణమాఫీలో పీఎం కిసాన్, రేషన్ కార్డు నిబంధనతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ అందరికి రుణమాఫీ చేశారని .. ఇప్పుడు కూడా మునపటి పద్దతిలోనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటి అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. ఏడు నెలలుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత బస్సు తప్పా అన్ని తుస్సే అని అన్నారు. హమీలపై త్వరలోనే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతారని అన్నారు. ప్రభుత్వం తప్పులపై పోరాటం చేస్తామన్నారు..

## రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ

రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పారు. రుణమాఫీ కార్యక్రమం అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని గుర్తుచేశారు. రూపాయి రూపాయి పోగుచేసి ఈ కార్యక్రమం చేపట్టామని, అన్ని కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని భట్టి స్పష్టం చేశారు. ఎవరిని వదలం అని రైతులకు డిప్యూటీ సీఎం భట్టి భరోసా కల్పించారు. ప్రజాభవన్ లో కాంగ్రెస్ కీలక నాయకులు సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూత్, ప్రతి ఓటర్ దగ్గరకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తల ఎత్తుకొని ఎక్కడ తగ్గకుండా ప్రచారం చేయాలని సూచించారు. మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని 25,000 చొప్పున నాలుగు దఫాలుగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రెండు లక్షల రుణమాఫీనీ నెలల వ్యవధిలోనే అమలు చేస్తుందని భట్టి చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అధికారం లోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఐదు హామీలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. అయితే అనుకున్నంతగా ఈ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రచారం జరగడం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటిస్తే అంతా ఆశ్చర్యపోయారని, సీఎం సవాల్ ఓట్ల కోసమే.. ఎన్నికల సవాల్ అనుకున్నారని చెప్పారు. కానీ.. అందరి అంచనాలు తలకిందులు చేస్తూ రూపాయి రూపాయి పోగుచేసి రుణమాఫీని అమలు చేయబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ నేతలందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడే కార్యక్రమం రుణమాఫీ అని, చెప్పిన మాట ప్రకారం చేస్తున్నామని ప్రతి గ్రామానికి కాంగ్రెస్ నాయకులు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరించి రైతులు ప్రజల హృదయాలు గెలవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు, నేతలకు భట్టి సూచించారు. ఆగస్టు నెల దాటకుండానే రూ.2లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ హామీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని, రూపాయి.. రూపాయి పొగుచేసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు కూడా రుణమాఫీ అందిస్తామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే హామీలు అమలు చేస్తున్నాం. కానీ, అనుకున్నంత ప్రచారం క్షేత్రస్థాయిలో జరగట్లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరిస్తూ రైతులు, ప్రజల హృదయాలు గెలవాలి అని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## ముగ్గురిని బలిగొన్న ఈత సరదా

బొప్పారంలో విషాదఛాయలు అలుము కున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భారీగా గంజాయి పట్టివేత

అనుమానస్పదంగా వెళ్తున్న ఓ కారును ఆపి తనిఖీ చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 18,45,625 రూపాయలు ఉంటుందని చెప్పారు. నిందితులు అశోక్ కుమార్, దీపు కుమార్, సుష్మా రాయ్‌ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఎవరైనా గంజాయి అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు బారిని పడి యువత భవ్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు.

## గందరగోళంగా రుణమాఫీ గైడ్‌లైన్స్

గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.29వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందన్నారు. ఏదో కొంతమందికి రుణమాఫీ చేసి సంబరాలు చేసేందుకు సిద్ధపడకండి అని హితవు పలికారు. పట్టాదారు పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్‌లో రుణమాఫీ డబ్బులు వేయాలని.. లేకపోతే రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసినట్లే అని అన్నారు. పాస్‌బుక్ ప్రామాణికం అయినప్పుడు రైతు భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఆంక్షలను చెప్పలేదని, మేనిఫెస్టోలో పెట్టలేదని నిరంజన్ రెడ్డి అన్నారు. ఆంక్షలు లేకుండా అందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన డిఎస్ మహేష్

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా శ్రీనివాస్ గౌడ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిఎస్ మహేష్ శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు. కష్టపడి అంకితభావంతో పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవిస్తుందని అలాగే వారి సేవలను పార్టీకి ఉపయోగపడేలా కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని డిఎస్ మహేష్ తెలిపారు.



# మహనీయులు మహేంద్రనాథ్ విగ్రహ ఆవిష్కరణ

## పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిఎస్ మహేష్

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం జొన్నల బోయ గూడ గ్రామంలో మహనీయులు మహేంద్ర నాథ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన కుమారుడు కర్ణాటక మాజీ డిజిపి రవీంద్రనాథ్ పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్ మహేష్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైనారు. సందర్భంగా డి ఎస్ మహేష్ మాట్లాడుతూ... ప్రజా బంధువు రాజకీయ దురంధరుడు, దళిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 18 శాఖలు మంత్రిగా నిర్వహించి ప్రజాసేవలో పనిచేసిన మహనీయులు మహేంద్రనాథ్ గారు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# నేరడ గ్రామంలో ఘనంగా మొహరం పీర్ల పండుగ





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : త్యాగానికి ప్రతిరూపమైన ఇమామ్ హస్సన్, హుస్సేన్ బలిదాన గుర్తుచేసుకుంటూ నేరేడ గ్రామంలో ఘనంగా పీర్ల పండగ నిర్వహించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం లోని నేరేడ గ్రామం లో మొహరం పండుగ చాలా ఘనంగా నిర్వహించారు. ఇక్కడ దాదాపు వంద సంవత్సరాలు పైగా పండుగ నిర్వహిస్తున్నారు.

కులమతాలకు అతీతంగా గ్రామంలో ప్రతి ఒక్కరు పాల్గొని పండుగ 10 రోజులపాటు నిష్టగా నిర్వహించారు. ఇక్కడ అన్ని కులాల వారు కలిసి భయభక్తులతో పండుగ జరుపుకుంటారు. ఈ ఊరిలో ముఖ్యంగా మొహర్రం చంద్రోదయం కనబడిన రోజు నుండి ఆషురా రోజు వరకు మద్యము, మత్తు పానీయాలు మరియు మాంసాహారం ముట్టరు. ఈ సాంప్రదాయ గ్రామంలో అన్ని కులాల వారు పాటిస్తారు. బుధవారం పండుగ చివరి రోజు కావడము వలన పీర్ల ను గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. ప్రతి ఒక్కరూ ఇమామ్ హస్సన్, హుస్సేన్ ఆశీర్వాదం తీసుకొని బెల్లంతో తయారు చేసిన పానకము నీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నరసింహారావు (పటేల్), ఆలస్యం మధు, ప్రసాద్, పెద్ద నరసింహారావు, మాజీ సర్పంచ్ మాజీ జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి సాయి, కిలారు భూషయ్య,ఆలస్యం నాగేశ్వరావు, వంకాయలపాటి పెద్ద వెంకయ్య, ముస్లిం గ్రామ పెద్దలు సౌందు సాహెబ్, షేక్ అఫ్జల్, పెద్ద ముజవర్ మదర్ సాహెబ్, షేక్ మీరా (పంగిడి బుజ్జ),ఎంపీటీసీ కొల్లి యామిని, మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాల్ రావు, గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యం, ఆలస్యం రాములు, దూసరి నేతాజీ, షేక్ జాని మీయ (రామాపురం), వడ్డేపుడి ముత్తయ్య, చెవుల ఖాదర్ బాబు ,వడ్డేపుడి క్రిష్ణ, వడ్డేపుడి బాబు, రాగం లింగబాబు, చెవుల ప్రసాద్, చేవుల తిరపయ్య, కోట బుచ్చాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీని హర్షిస్తూ నేడు నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : ఈ నెల 18వ తేదీన అనగా గురువారం నుండి రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీని హర్షిస్తూ పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలుగు మండలాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి ట్రాక్టర్ ర్యాలీలకు పిలుపునిచ్చినట్టు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నేలకొండపల్లి మండలంలో సత్యసాయిబాబా ఆలయం నుండి నేలకొండపల్లి మార్కెట్ యాడ్ వద్ద గల రైతు వేదిక వరకు, కూసుమంచి మండలంలో పాలేరు నుండి కూసుమంచి రైతు వేదిక వరకు, ఖమ్మం రూరల్ మండలంలో మద్దులపల్లి నుంచి పొన్నెకల్ రైతు వేదిక వరకు, తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు నుండి దమ్మాయిగూడెం రైతు వేదిక వరకు ట్రాక్టర్ ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ర్యాలీ అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆయా రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో లబ్దిదారులు, రైతులు పాల్గొంటారన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించి నేరుగా లబ్ధిదారులు, రైతులతో ప్రసంగిస్తారని తెలిపారు. కావున నాలుగు మండలాలకు చెందిన రుణమాఫీ లబ్ధిదారులు, రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దయాకర్ రెడ్డి కోరారు.

# డీఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఏస్ ఏస్ అమలు

## -పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే డీఎస్సీ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని 6 పరీక్ష కేంద్రాలలో జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లలో, ఉదయం 09:00 నుండి 12:00 మధ్యాహ్నం మరియు 2:00 పీ ఎం నుండి 05: 00పి ఎం వరకు కమిషనరేట్ పరిధిలో నిర్వహించే పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 అంక్షాలు అమలలో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.



# వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ను కాంగ్రెస్ నాయకులు వీరపాగా కరుణాకర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన నాయకులకు పార్టీ గుర్తించి నామినేట్ పదవులు ఇచ్చి గౌరవిస్తుందని కరుణాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం రాజశేఖర్, కొమ్ము పవన్ గంధం సునీల్ వినయ్ పాల్గొన్నారు.

# చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు..

## ఆందోళన చెందుతున్న స్థానిక ప్రజలు

**తెలంగాణ ముచ్చట్లు** : ప్రకాశం జిల్లా రాచర్ల మండలం రాచర్ల ఫారం సమీపంలో చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు నెలకొన్నాయి. రాచర్ల ఫారం సమీపంలోని ఓ పొలంలో పొలానికి చెందిన రైతుపులిని పోలివున్న పాదముద్రలను గుర్తించాడు. సమాచారాన్ని అందుకున్న అటవీశాఖ అధికారులు పాద ముద్రలను పరిశీలించారు.ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని చిరుత తిరుగుతుందని నిర్ధారణ అయితే బంధించేందుకు బోన్లు ఏర్పాటు చేస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు వ్యాప్తి చెందడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు

# ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుపై చేసిన అనుచిత వాక్యాలను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు

**మంత్రాలయం,తెలంగాణ ముచ్చట్లు** : మంత్రాలయం ఏపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి గారు మీడియా జర్నలిస్టుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం మంత్రాలయం తాలుకా కమిటీ, మండల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే తాలుకా అధ్యక్షులు జయరాజు, ప్రధాన కార్యదర్శి హుస్సేని, కోశాధికారి సాబువలి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గా సూర్య నారాయణ ఆచార్, తాలూకా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర గౌడు, నరసప్ప, మండల గౌరవాధ్యక్షులు రానోజిరావు, అధ్యక్షులు భీమరాయ, కార్యదర్శి వెంకట్, కోశాధికారి రఫీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామస్వామి, శ్రీధర్, కంతం నరసింహ, కప్పన్న, రవి, రామాంజనేయులు, ఆనంద్.

# రైతుకు అండగా నిలవాలనే రుణమాఫీ

## వ్యవసాయం బలోపేతం చేసేందుకే నిర్ణయం రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : రైతు దేశానికి వెన్నెముక అని.. ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృడ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేస్తున్నామని రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణలో వ్యవసాయం మరింత లాభసాటిగా మారాలి. అంతిమంగా రైతు సోదరులు ఆర్థికంగా బలపడడానికి రైతాంగానికి ఎల్లవేళలా ఈ ప్రభుత్వం అండగా ఉ ంటుందన్నారు. అందు కే రైతులకు రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 60 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నదని చెప్పారు. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర ప్రజలు రాష్ట్ర బాగుంటుంది, వ్యవసాయ రంగం అభివృద్ధికి మించిన ప్రాధాన్యత ఈ ప్రభుత్వానికి మరొకటి లేదు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉ జ్వలంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రాబోయే కాలంలో ప్రభుత్వం రైతులకు మరింత అండగా నిలుస్తుంది. రైతును రాజు చేయాలన్నది ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ఈ లక్ష్యం చేరుకోవడానికి పంట రుణ మాఫీ పథకం ద్వారా రైతన్నలకు మంచి ప్రారంభం లభించిందన్నారు. జూలై 18వ తేదీన లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని, ఆ రోజు సాయంత్రం వరకు రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని పేర్కొన్నారు.

# ఆలయాల్లో తొలి ఏకాదశి రద్దీ

## వేకువ జామునుంచే భక్తుల రాక

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తొలి ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవ, వైష్ణవ ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. తెలంగాణలోని ధర్మపురి, వేములవాడు, కొమురవెల్లి, యాదాద్రి వంటి ప్రముఖ ఆలయాలకు భక్తుల తాకిడి నెలకొంది. బుధవారం తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో పలు ఆలయాలకు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పుణ్య స్నానాలు ఆచరించి ఆలయంలో దీపాలు వెలగించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ దైవ స్మరణలో నిమగ్నమవుతారు. అటు ఎపిలోనూ ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. శ్రీశైలం మల్లన్న, విజయవాడ కనకదుర్గ, సింహాచలం వంటి పుణ్య క్షేత్రాలకు భక్తులు చేరుకుని దర్శించు కున్నారు. కాగా ఏకాదశి సందర్భంగా రెండు రాష్టాల్లోని ప్రముఖ ఆలయాల్లో ఇప్పటికే అన్ని ఏర్పాటు చేశారు. భక్తుల రద్దని దృష్టిలో పెట్టుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

# నిజామాబాద్‌లో బ్యాంక్ మేనేజర్ మోసం

## - ఖాతాదారుల పేరుతో రుణాలు తీసి డ్రా

## - 5కోట్ల వరకు మోసం చేసి పరార్

నిజామాబాద్, తెలంగాణ ముచ్చట్లు : నిజామాబాద్ జిల్లా కేంద్రంగా భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. ఖాతాదారుల డబ్బులను లాగేసుకున్న ఓ బ్యాంక్ మేనేజర్ ఉడాయించాడు. దాదాపు ఐదుకోట్ల వరకు ఖాతాల్లో ఉన్న నగదును లాగేసుకున్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్‌లోని యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని తెలిసింది. ప్రైవేటు వ్యక్తుల పేరిట రూ.కోట్లల్లో స్కాం చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు గుర్తించిన లెక్కల ప్రకారం 42 మంది ఖాతాల్లో రూ.5 కోట్ల కుంభకోణం జరిగినట్లు తెలుస్తోంది. శివాజీ నగర్ బ్యాంకులో పని చేస్తున్న బ్యాంక్ మేనేజర్ అజయ్ ..ముద్ర, బిజినెస్, పర్సనల్, విద్యా, ఓ.డి. రుణాల పేరుతో ఖాతాదారుల పేర్లతో రుణాలు తీసుకున్నాడు.అయితే వాటిని లబ్ధిదారుల ఖాతాకు కాకుండా నేరుగా తన ఖాతాలకు మళ్లించాడు. ఆ తర్వాత పలువురికి ఈఎంఐ చెల్లించాలని బ్యాంకు నుంచి వారి ఫోన్లకు సందేశాలు వెళ్లాయి. దీంతో పాటు మరి కొందరు డిఫాల్టర్ అయ్యారు. బాధితులు బ్యాంకుకు వెళ్లి ఆరాతీయగా స్కాం జరిగిన విషయం బయటకు వచ్చింది. ఈ ఘటనపై అప్రమత్తమైన యూనియన్ బ్యాంక్ అధికారులు అంతర్గత విచారణ చేపట్టారు. బాధితులను పిలిపించి వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుతం స్కాంకు పాల్పడిన సదరు అధికారి అజ్ఞాతంలో ఉన్నట్లు సమాచారం. అయితే బ్యాంకు అధికారులు ఈ విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడుతున్నారు. అజయ్ గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వాడుగా గుర్తించారు. అతని కోసం గాలిస్తున్నారు.

# ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య విచారకరం

## - ఆత్మహత్య ఘటనపై రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జ్ తో విచారణ చేయించాలి

## - నిందితులపై 306 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి

## - అటాచ్మెంట్ కాదు జైలుకు తరలించాలి

## - ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య సంఘటన విచారకరమని , ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ విషయంలో నిష్పక్షపాత విచారణకు రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జి కు బాధ్యతలు అప్పగించాలని , నిందితులపై సెక్షన్ 306 కింద కేసు నమోదు చేయాలని , అదేవిధంగా నిందితులైన పోలీస్ అధికారులను అటాచ్మెంట్ చేయడం కాదు వారందరిని జైలుకు తరలించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ , ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ తోటి పోలీసు అధికారి పై సిఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లు కులం పేరుతో దూషించడమే కాకుండా అనేక రకాలుగా వేధించి , ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన వీరిని అటాచ్మెంట్ చేయడం కాదు జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని , మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటాచ్మెంట్ పేరుతో చేతులు దులుపుకునే చర్యలు మంచివి కావని హితవు పలికారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయానికి విచ్చేసిన ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి కి ఈ సందర్భంగా సంఘం నాయకులు శాలువా కప్పి , ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉ ద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , నాయకులు దేవల్ల నాగేశ్వరరావు , పగిడిపల్లి నాగేశ్వరరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# "కీలక" సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం.... నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చు కే అందించేందుకు.... కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలా చొరవ చూపుతున్నారు పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు. ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామి నారాయణ స్కూల్ యాజమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్ లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వ సదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ , శాఖమూరి రమేష్ , జొన్నల గడ్డ రవి, కొప్పుల చంద్ర శేఖర్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి దోపిడీని ప్రజలకు తెలియజేస్తాం

## తోట సీతారామలక్ష్మి

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : వైసిపి ముఖ్యమంత్రి జగన్ పాలన ఐదేళ్లలో జరిగిన అక్రమాలు అవినీతి కుంభకోణాలు, దౌర్జన్యాలపై ఏపీ ప్రభుత్వం శ్వేత పత్రాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామని టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. వైసిపి పాలనలో 1.75 లక్షల ఎకరాల భూమి ఆక్రమణకు గురయ్యాయని ఇల్లపట్టాల పేరుతో పదివేల ఎకరా భూమిని, ఇసుక దందాలో 9,750 కోట్ల రూపాయల దోచుకున్నారని విమర్శించారు.



# పేద విద్యార్థుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించిన ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ

తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణానికి చెందిన ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు నంద్యాల ఖాసిం వలి పేద విద్యార్థులకు 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ బి, ఇస్మాయిల్ కొద్దిరోజుల క్రితం తండ్రిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లి కూలి పనులకు వెళితే ఇల్లు గడుస్తుంది.ఇస్మాయిల్, హుస్సేన్ బి చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు నంద్యాల ఖాసిం వలి వారి చదువుల కోసం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఫోన్ పే ద్వారా వారి అకౌంట్ కి నంద్యాల ఖాసీం వలి 50వేల రూపాయలు జమ చేశారు. ఇస్మాయిల్ ఇంటర్ ఫస్టియర్ చదువుతుండగా హుస్సేన్ బి ప్రస్తుతం బీఫార్మసీ చేస్తుంది. భవిష్యత్తులో కూడా వీరికి అండగా ఉంటామని ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ నంద్యాల ఖాసిం వలి వెల్లడించారు.



# మొహారం వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

మంత్రాలయం, తెలంగాణ ముచ్చట్లు : మంత్రాలయం టౌన్ నందు మొహరం వేడుకల్లో పాల్గొన్న మంత్రాలయం మండల అధ్యక్షుడు పన్నగ వెంకటేష్ స్వామి గారు మరియు జిల్లా తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ విజయరామరెడ్డి , హొండే హనుమంతు, బెస్త పవన్ కుమార్, వట్టెప్ప నరసింహ, చిన్న సుంకప్ప, యోబు, సున్నం రామకృష్ణ,చిన్న భీమ్మన తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు



# పాలేరు నియోజవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన

**- పైనంపల్లి, జక్కేపల్లిలో నూతన చెక్ డ్యాంల నిర్మాణానికి స్థల పరిశీలన**

**- కూసుమంచి మండలంలో పలు కుటుంబాలకు పరామర్శ**

**- పెద్దతండా గ్రామంలో ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల సందర్శన**





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి , ఖమ్మం రూరల్ మండలాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం లో ఉన్న చెక్ డ్యాం ఎత్తు పెంచే అంశంతో పాటు రామచంద్రాపురం, పైనంపల్లి గ్రామాల మధ్య నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు.



అనంతరం కూసుమంచి మండలం జక్కేపల్లి లో కూడా నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అలాగే ఈశ్వరమదారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి తండ్రి చనిపోగా దశదిన కర్మకు, జుజ్జులరావు పేట లో కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, మంకెన వాసు, పెంద్ర అంజయ్య, జూకూరి గోపాల్ రావు, హఫీజుద్దీన్ రమేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, యడవల్లి రామి రెడ్డి, చాట్ల పరుశురాం, వినోద, బాసు, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటింటి కుష్టువ్యాధి సర్వే

పులివెందుల, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర వ్యాప్తంగా గురువారం అనగా 18-7-24 నుండి 2-8-24 వరకు రాష్ట్రంలో కుష్టు వ్యాధి నిర్మూలన ధ్యేయంగా కుష్టు వ్యాధి కి సంబంధించిన ఎల్సిడిసి అనే కార్యక్రమం ప్రారంభం కానున్నదని బుధవారం డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ సుబ్బారెడ్డి తెలియజేశారు. అన్ని పీహెచ్సి, యూపీహెచ్సి కి సంబంధించి మెడికల్ ఆఫీసర్స్, ఏఎన్ఎంలు, అశా వర్కర్లు, సూపర్వైజర్లు, స్టాఫ్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొని, ఆశా వర్కర్లు నిర్వహించే హౌస్ టూ హౌస్ సర్వే లో కుష్టు వ్యాధి కి సంబంధించిన అనుమానితులను గుర్తించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# తట్టా పారా పట్టిన ఆటో డ్రైవర్లు

**- రోడ్లపై ఏర్పడ్డ గతుకులను పూడ్చే పని పెట్టుకున్న అన్నదమ్ములు**

**- ఈ రోడ్డుపై వాహనం నడిపితే మా సంపాదన మెకానిక్ షెడ్ కి ఆవేదన**

**- ఇప్పటికైనా ఈ రోడ్ల మరమ్మతును చేపట్టండి అని అధికారులకు ఆవేదన వ్యక్తం చేస్తూ**



స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు : ఓ ఆటో డ్రైవర్లు ఇద్దరూ ఏమనుకున్నారో ఏమోగానీ బుధవారం సాయంకాలం తమ యొక్క ఆటో తీసుకొని తట్టాపార చేత పట్టి రోడ్లమీద ఎక్కడ గతులు ఉన్నాయో ఆ గతుకులను మట్టితో పూడ్చే పని పెట్టుకున్న సంగతి వెలుగులోకి వచ్చింది రోడ్లపై ఉన్న కల్వర్టులతోనే సతమతమవుతున్న ఆటో డ్రైవర్లు లకు దానికి తోడు రోడ్లపై రైతులు జెసిబిలుతో గోతులు తీసి వ్యవసాయ సంబంధిత పైప్ లైన్స్ వేసుకోవడం ద్వారా ఏర్పడ్డ గతుకులను ఏర్పడ్డా బ్రతుకులను పూడ్చే పని పెట్టుకున్నారు ఈ ఇద్దరు డ్రైవర్లు పూర్తి వివరాల్లోకి వెళితే ఘనపూర్ నుండి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న విశ్వనాధపురం గ్రామం నుండి సూరారం వరకు ప్రధాన రహదారి పూర్తిగా పాడైన సంగతి విధితమే ఈ రహదారిపై వాహనాలు నడవని పరిస్థితి అందరికీ తెలిసిన విషయమే గతంలో ఈ రోడ్ల సమస్యపై అనేకసార్లు పత్రికల్లో వచ్చిన అనే అధికారులు. గత ప్రభుత్వంలో ఈ రోడ్ల గురించి కల్వర్టుల గురించి ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న చేస్తామని చెప్పి మాటలు మాత్రమే సరే గాని చేతలు మాత్రం శూన్యం ఇది వర్షకాలం



అవడంతో రోడ్లపై ఏర్పడ్డ పూర్తిగా ఆటోలు పాడై పోతున్న సందర్భంలో ఆవేదన చెందిన చెందిన ఆటోడ్రైవర్ సతీష్ చారి, రామాచారి లు కలిసి తట్టాపారతో రోడ్డు పక్కన ఉన్న మట్టిని తీసి రోడ్డుపై ఏర్పడ్డ గోతుల్లో మట్టిని పోసి పూడ్చి వేస్తూ శబాష్ డ్రైవర్ అన్న ఉ ంటున్నారు .అనంతరం ఆ ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఈ రోడ్ల గురించి అనేకసార్లు కథనాలు వచ్చినప్పటికిని ఏ ఒక్క అధికారి స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు గత ఎన్నికల ముందు ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీహరి గ్రామానికి వచ్చినప్పుడు ఈ రోడ్డును బాగు చేస్తానని మాట ఇచ్చాడని ఇప్పటికైనా ఈ రోడ్డును ఈ రోడ్డుపై ఉన్న 11 కల్వర్టులను విశ్వనాధపురం పంచాయతీ నుండి సూరారం గ్రామం వరకు ఉ న్న రోడ్డును తిరిగి కొత్తగా వేయాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరుతున్నామన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక డ్రైవర్ల బ్రతుకులు ఆగమయ్యాయని ఫ్రీ బస్సు వల్ల ఎప్పుడు కేసతికిలబడ్డ మా జీవితాలకు ఈ రోడ్లపై వాహనాలు నడుపుతుంటే మా సంపాదన ఆటో రిపేర్లకి సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గతుకుల్లో ఆటో నడపాలంటే సంపాదించే దానికంటే మెకానిక్ షాపులో పెట్టే ఖర్చు ఎక్కువైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా మా నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ రోడ్డు పరిస్థితిని పట్టించుకోవాలని గత ఎన్నికల్లో చెప్పినట్టుగా ఈ సమస్య నుండి మాకు అతి త్వరగా విముక్తి కల్పించాలని ఈ రోడ్డును మరమ్మతు చేయాలని కోరుతున్నారు ఈ రహదారి గుండా ప్రయాణం చేయాలంటే నరకం చూస్తున్నామని అన్నారు.





# నూతన ఎస్పీని కలిసిన ప్రకాశం జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు ఎంపీ

తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా శ్రీ ఏఆర్ దామోదర్, ఐ.పి.యస్., గారు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాదకపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు గారు,ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులరెడ్డి గారు మరియు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ గారు.



# మస్తాన్ స్వామి దర్గాకొండపై మృతదేహం కలకలం

**తెలంగాణ ముచ్చట్లు :** ప్రకాశం జిల్లా కంభం పట్టణంలోని మస్తాన్ స్వామి దర్గా కొండపై మృతదేహం కలకలం రేపింది. మృతుడు బాపట్ల జిల్లా మార్టూరు కు చెందిన సురేష్ గా పోలీసులు గుర్తించారు. సురేష్ కంభం రైల్వే స్టేషన్ లో గ్యాంగ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. నెలరోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చిన సురేష్ అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు సురేష్ కోసం వెతికి పోలీసులను ఆశ్రయించారు. నెలరోజుల తర్వాత సురేష్ శవమై తేలాడు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# మనం న్యాయాన్ని కాపాడితే న్యాయమే మనల్ని కాపాడుతుంది .. న్యాయవాదులు

**ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం .. రాంపండు, న్యూటన్ లకు సత్కారం**

భీమవరం,తెలంగాణ ముచ్చట్లు : ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయవ్యవస్థకు పునాది అని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోండాడ రామ్మోహన్ రావు (రాంపండు), భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ఏర్పాటుకు గుర్తింపు చర్యగా ప్రతిఏటా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ సృష్టికి కారణమైన ఒడంబడిక రోమ్ స్టాట్యు వార్షికోత్సవము కారణంగా ఇంటర్నేషనల్ జస్టిస్ డే కోసం ఎంచుకున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మనం న్యాయాన్ని కాపాడితే న్యాయమే మనల్ని కాపాడుతుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాంపండు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు న్యూటన్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి అడపా ప్రసన్న కుమార్, ఉపాధ్యక్షులు కే వెంకట్రావు, ఆర్ హరి, జనసేన లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఉ ండపల్లి రమేష్ నాయుడు, పాల్గొన్నారు.

# కృష్ణ జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణాజిల్లా నూతన ఎస్పీ

మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : కృష్ణా జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆర్ గంగాధరరావు ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఐఏఎస్ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఇరు శాఖల సమన్వయంతో ప్రజలకు పూర్తి స్థాయి న్యాయం కోసం పోలీసు శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ కి తెలిపారు.



## త్యాగానికి మతసామరస్యానికి ప్రతీక మొహర్రం - సమతా సైనిక్ దళ్

**- అభిమానం తో కడివేళ్ల గ్రామానికి ఆహ్వానం తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు - రంగయ్య**

**- ఊపిరి ఉనంత వరకు మీకు అండగా ఉంటా -రంగయ్య**

**- డప్పు వాయిద్యాలతో టపాకాయలతో పూలవర్షం కురిపిస్తూ అందరిని ఆకట్టుకున్న రంగయ్య గారి భారీ ఊరేగింపు**

**- అభిమానంలో సామాజిక సేవలలో తగ్గని కడివెళ్ల యూత్**

ఎమ్మిగనూరు, తెలంగాణ ముచ్చట్లు : యెమ్మిగనూరు నియోజకవర్గం కడివెళ్ల గ్రామ మాల పెద్దలు యువదళం యూత్ అభిమానుల ఆహ్వానం మేరకు మొహర్రం సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లేష్, పరమేష్ ఆధ్వర్యంలో యువ నాయకులు నల్లన్న బలరాం రాముడు కేశవ నర్సింహా తూకరం ఆటో నర్సింహా గోపాల్ వినోద్ సమక్షంలో ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేసి అభిమానం చాటుకున్నారు. కానివిని ఎరుగని రీతిలో పూల వర్షం తో టపాకాయలతో డప్పు వాయిద్యాల నడుమ భారీ ఊరేగింపు నిర్వహించారు. అభిమానులు నాయకులు కార్యకర్తలు కులమతాలకు అతీతంగా వందలాది గా తరలివచ్చారు. గ్రామ సర్పంచ్ పూలమాలలు తో ఆహ్వానం తెలిపి గ్రామానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.కేరింతలతో యువత ఆనందం వ్యక్తం చేశారు. దళిత వాడల లో పర్యటన చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందరికి అండగా అందుబాటులో ఉంటా అని హామీ ఇచ్చారు. ఇంత భారీ ఏర్పాట్లు చేసిన యువదళం జిల్లా నాయకులు నల్లన్న బలరాం రాముడు నర్సింహా పార్లపల్లి లక్ష్మణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు రంగయ్య గారు తెలిపారు.కార్యక్రమం లోజై భీమ్ యువత యువదళం నాయకులు తెర్నేకల్ యువత భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్యుడు జయంతి వేడుకలు



డోన్, తెలంగాణ ముచ్చట్లు : బుదవారం నంద్యాల జిల్లా డోన్ పట్టణం నందు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు డోన్ టౌన్ సెక్రటరీ చౌటా రామయ్య ఆధ్వర్యంలో ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏకలవ్యుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎరుకుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మేడసారి గోపాల్ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోటా రాముడు హాజరైనారు మేడ సారి గోపాల్ మాట్లాడుతూ గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు గత సంవత్సరం ఏకలవ్యుడు జయంతి వేడుకల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని సాక్షాత్తు వేలాది మంది ఎరుకల కమ్యూనిటీకి చెందిన వారందరి ముందర మాట ఇవ్వడం జరిగింది ఇప్పుడు మాట నిలబెట్టుకోవాలని ఎరుకల హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుంది మోటా రాముడు మాట్లాడుతూ ఎరుకల జాతి వారికి కులవృత్తులు లేక ఈత వనములు ఎదురు బొంగులు లేక పందులపై ఆధారపడాల్సి వస్తుంది ప్రభుత్వాలు పందుల పెంపకదారులపై కక్ష సాధింపు సాధిస్తుంది ఎరుకల కుటుంబాలకు విద్య వైద్యం సక్రమంగా నిధులు కేటాయించాలి రాజకీయాలలో ప్రాధాన్యత కల్పించాలి ఈ కార్యక్రమంలో సాలన్న. ప్రతాప్ శ్రీనివాసులు మధు తదితరులు పాల్గొన్నారు.

# 40 మంది దంపతులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు





భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : ఆషాఢ మాసం తొలి ఏకాదశి సందర్భంగా భీమవరం మెంటేవారితోటలోని శ్రీబాలత్రిపుర సుందరిదేవి అమ్మవారి ఆలయంలో 40 మంది దంపతులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలను నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో యామిజాల కృష్ణ శర్మ ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ లచే అమ్మవారికి కుంకుమ పూజలు, పంచామృతాలతో అభిషేకాలను వేదమంత్రాలతో నిర్వహించారు. పట్టణానికి చెందిన మారిశెట్టి తాతారావు, సత్యకుమారి దంపతులచే అమ్మవారికి వివిధ రకాల పండ్లు, ఆకుకూరలతో శాఖంబరి దేవిగా అలంకరణ చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 40 మంది దంపతులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు చేశారు. పూజలో పాల్గొన్న భక్తులకు ఉంగరాల రాజు, కోడె యుగంధర్, తోట సురేష్ సహకారంతో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి ప్రమేయంతోనే నాపై హత్యా యత్నానికి కుట్ర

**- ఐపీసీ 307 సెక్షన్ కింద కేసు నమోదైన పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి**

**- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు**




ఉండి,తెలంగాణ ముచ్చట్లు : గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రమేయంతోనే నాపై హత్యా యత్నానికి కుట్ర జరిగిందని ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు కుండ బద్దలు కొట్టారు. జగన్మోహన్ రెడ్డి దగ్గరుండి నేరుగా చేయించిన కుట్ర ఇది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోం శాఖ మైసూరా రెడ్డి ఇటీవల మాట్లాడుతూ పోలీసు అధికారులు ఏదో చేస్తే, ముఖ్యమంత్రి కెందుకు ప్రమేయం ఉంటుందని మాట్లాడడం ఆశ్చర్యం కలిగించింది. హోం మంత్రిగా పనిచేసిన మైసూరా రెడ్డికి కుట్ర దారుడు ఎక్కడో ఉంటాడని, సీన్లో పాత్రధారులు మాత్రమే ఉంటారని తెలియదా? అని ప్రశ్నించారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో గూగుల్ టేక్ అవుట్ ఆధారంగా ఎవరి కొంపకు ఎన్ని ఫోన్లు వెళ్లాయో కనిపెట్టినట్టుగానే, ఈ కేసులో గూగుల్ టేక్ అవుట్ ఆధారంగా ఆధారాలను సేకరిస్తే తాడేపల్లి కొంపకు ఎన్నిసార్లు ఫోన్లు వెళ్లాయో తెలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి ప్రమేయం లేకుంటే ఉదయం 9 గంటలకు ఫిర్యాదును స్వీకరించి, 10 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఫిర్యాదు ఇచ్చిన వాన్ని, సాక్షిని ఏకకాలంలో విచారించకుండానే, గంటన్నర వ్యవధిలో మంగళగిరి నుంచి హైదరాబాదుకు 25 మంది పోలీసులతో వచ్చి అరెస్టు చేయడం సాధ్యమయ్యే పనేనా? అంటూ నిలదీశారు. 25 మంది పోలీసు సిబ్బందిని మొబైల్ చేయడానికి ఎంత సమయం పడుతుందో చెప్పాలన్నారు. సాధారణంగా ఇటువంటి కేసులలో ముందు రోజు రాత్రి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అనంతరం రాత్రికి రాత్రే బయలుదేరుతారు. నన్ను అరెస్టు చేసే సమయంలో కూడా అలాగే వ్యవహరించారు . 25 మంది పోలీసు బృందంలో ఒక లేడీ పోలీసు అధికారి కూడా ఉన్నారు. ఎవరైనా మహిళలు అరెస్టు సమయంలో అడ్డుకుంటే వారిని పక్కకు తొలగించడానికి లేడీ పోలీసు అధికారిని వెంటబెట్టుకొని వచ్చారన్నారు. ఇదంతా ముందస్తుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారమే కుట్రపూరితంగా నన్ను అరెస్టు చేశారని రఘురామకృష్ణం రాజు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సీతారామాంజనేయులు ప్లాన్ చేయగా, పీవీ సునీల్ కుమార్, సునీల్ నాయక్, విజయ్ పాల్ పగడ్బందీగా అమలు చేశారని తెలిపారు. సిఐడి కార్యాలయంలో చిత్రహింసలకు గురి చేసి చంపాలని చూశారు. వారు కొట్టిన దెబ్బలకు నేను చనిపోతే వారిపైకి కేసు రాకుండా ఉండడానికి ముందస్తుగానే వైద్య బృందాన్ని సిద్ధం చేసి పెట్టుకున్నారు. శ్రీకాంత్ అనే కార్డియాలజిస్ట్ నా కాళ్లకు తగిలిన దెబ్బలు చూసి బ్లడ్ తిన్నర్స్ వాడమని చెప్పారు. అప్పుడు నాకు బీపీ చెక్ చేయగా160/ 110 గా ఉన్నప్పటికీ, 120/ 80 ఉన్నట్లు గుంటూరుప్రభుత్వఆసుపత్రి సూపరింటెండెంట్ప్రభావతి వైద్య నివేదికను అందజేశారన్నారు..



## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న కేంద్ర రోడ్డు రవాణా మరియు హై వేస్ కేబినెట్ మంత్రి నితిన్ గడ్కరీ

నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు : బుధవారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న కేంద్ర రోడ్డు రవాణా మరియు హై వేస్ కేబినెట్ మంత్రి నితిన్ గడ్కరీ గారికి రాష్ట్ర రహదారులు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు శాఖ మంత్రి వర్యులు బి.సి జనార్ధన్ రెడ్డి, ఆర్%డ%బి ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, చంద్రగిరి ఎంఎల్ఎ పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి గారు ఎయిర్పోర్ట్ విఐపీ లాంజ్ నందు ఏపీ జాతీయ రహదారులు, హై వే ప్రాజెక్టులపై అధికారులతో మరియు ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. రాష్ట్రంలో రహదారి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రహౌఅభివృద్ధికి చక్కటి బాటలు వేయాలని రోడ్లు భవనాలు బాలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారులతో రాష్ట్రంలోని రహదారులను అనుసంధానం చేస్తూ వివిధ దశల్లో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు, భూ సేకరణ సమస్యలు, నూతనంగా నిర్మించాల్సిన రహదారులు, పెండింగ్లో ఉన్న రహదారులు సంబంధిత వాటిపై వివరాలను రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. మౌలిక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా కోరారు. అనంతరం కేంద్రమంత్రి మదనపల్లె కు హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్ళారు.

## మొహరం పండుగ కాదు దుఃఖ దినములు



మచిలీపట్నం,తెలంగాణ ముచ్చట్లు : కృష్ణాజిల్లా మచిలీపట్నం కోనేరు సెంటర్లో పెద్ద ఎత్తున మొహరం పురస్కరించుకుని ముస్లిం సోదరులు చెస్ట్ బీడింగ్ నిర్వహించారు. మొహర్రం పండుగ త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహరం పండుగ ప్రత్యేకతన కి గుర్తుగా ఈ దినము జరుపుకుంటారని రక్త తర్పణ చేయడం మనమానవజాతి త్యాగం ఎంతో గొప్పదని మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే ఈ పండుగ యొక్క ప్రత్యేకతని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ తొలి విడతలో 1,17,136 సీట్లు భర్తీ

**- సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ నవ్య**

**- జులై 19 నుండి ప్రారంభం కానున్న తరగతులు**

**- మలివిడత కోసం మిగిలి ఉన్న సీట్లు 19,524**

**- తదుపరి దశలో క్రీడా, ఎన్ సిసి కోటా సీట్ల భర్తీ**

మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : ఇంజ నీరింగ్ ప్రవేశాలకు నిర్దేశించిన ఎపిఈఎపిసెట్ 2024 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా బుధవారం తొలివిడత సీట్ల కేటాయింపును పూర్తి చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు, ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. విధ్యార్థులు జులై 22వ తేదీ లోపు తమకు నిర్దేశించిన కళాశాలల్లో ఆన్ లైన్ రిపోర్టింగ్ తో పాటు, వ్యక్తిగతంగా కళాశాలలో నమోదును పూర్తి చేయవలసి ఉందన్నారు. అయితే జులై 19 నుండే తరగతులు ప్రారంభం అవుతాయని వివరించారు. అర్హత పొందిన 1,86,031 మందిలో తొలి విడత కౌన్సిలింగ్ కోసం 1,28,619 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, ధృవీకరణ పత్రాల తనిఖీ అనంతరం 1,28,065 మంది అర్హత సాధించారన్నారు. కోర్సుల ఎంపికలను 1,26,608 మంది పూర్తి చేసుకోగా, 44,69,203 ఎంపికలు నమోదు అయ్యాయని కన్వీనర్ పేర్కొన్నారు. కన్వీనర్ కోటా కింద 24 విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలల్లో 6877 సీట్లు ఉండగా, 6189 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. 212 ప్రవేటు కళాశాలల్లో 1,21,951 సీట్లు ఉండగా, 1,03,247 భర్తీ అయ్యాయని, 9 ప్రవేటు విశ్వవిద్యాలయాల్లో 7832 సీట్లు ఉండగా, 7700 సీట్లు భర్తీ చేసామని తెలిపారు. మొత్తంగా 245 కళాశాలల్లో 1,36,660 సీట్లు ఉండగా, 1,17,136 సీట్లు భర్తీ అయ్యాయని, 19,524 సీట్లు మలివిడత కోసం ఉన్నాయని డాక్టర్ నవ్య వివరించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# త్యాగాన్ని స్మరిస్తూ మొహర్రం

**- మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ**





మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : త్యాగాన్ని స్మరిస్తూ మొహర్రం – మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మొహర్రం సందర్భంగా ముస్లిం సోదరులకు సంఘీభావాన్ని ప్రకటించారు. స్థానిక కోనేరు సెంటర్లో అమరవీరులను తల్చుకుంటూ చెస్ట్ బీటింగ్ రక్త తర్పణ కార్యక్రమాన్ని ముస్లింలు చేపట్టారని తెలిపారు. కర్బలా యుద్ధంలో మహమ్మద్ ప్రవక్త మనవడు ఇమామ్ హుస్సేన్ తో పాటు ఆయన అనుచరుల వీర మరణాన్ని గుర్తు చేసుకుంటూ మొహర్రం జరుపుకుంటారని ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి మాసంమొహర్రం అని వారిని స్మరిస్తూ ఊర్లలో పీర్లను ప్రతిష్టించి ఊరేగిస్తూ నిప్పుల గుండాన్ని ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో పీర్లను చేతబట్టి నిప్పుల గుండం ప్రవేశం చేస్తారని అన్నారు. మొహర్రం మాసంలో ముస్లింలు ఆడంబరాలకు దూరంగా ఉంటూ సంతాపదినాలుగా పాటిస్తారని ముస్లిం సోదరులకు సంఘీభావం ప్రకటిస్తూ వివిధ సంఘాలు కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు జనసేన టిడిపి నాయకులు పురప్రజలు పాల్గొన్నారు.

# మొరాయించిన ఆర్టీసీ బస్సు



మచిలీపట్నం,తెలంగాణముచ్చట్లు : స్తానిక మచిలీపట్నం బుధవారం ఇటీవల కాలంలో ఆర్టీసీ బస్సులు మొరాయించి ప్రయాణి కులు ఇబ్బంది గురవుతున్నారు. బందరు బైపాస్ రోడ్ లో మచిలీపట్నం నుంచి అవనిగడ్డ కు వెళ్లే బస్సు మొరాయించి ఆగిపోయింది. బస్సులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పాలవుతున్నారు. మహిళలు, వృద్ధులు బస్సు సాంకేతికత లోపంతో చెడిపోవడం వల్ల తీవ్ర అసహనాన్ని గురయ్యారు. గంటల కొద్దీ ఎండలో పడిగాపులు పడుతున్నారు. ఆర్టీసీ డిపోకు ఫోన్ చేసిన ఎటువంటి స్పందన రావటం లేదని వాపోతున్నారు. అధికారులు స్పందించి ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుకుంటున్నారు.

# ఎన్ఎస్పి నీటి విడుదల హర్షణియం

**-తాగునీటి అవసరాలకు నీటి విడుదల**

**-ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**-పర్చూరు శాసనసభ్యులు ఏలూరి**



పర్చూరు,తెలంగాణ ముచ్చట్లు : గ్రామాలలో తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రజల అవసరాలు తీర్చేందుకు సాగర్ జలాలు విడుదల చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రభుత్వం తీసుకున్న చొరవ హర్షణియమని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పల్నాడు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఎన్ఎస్పి కుడి ప్రధాన కాలువ ద్వారా బుధవారం నీటిని విడుదల చేయడం ప్రజల పట్ల కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధగా నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ప్రజల అవసరాలను ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి పట్ల ప్రభుత్వం స్పందన ఎనలేనిదన్నారు. సాగర్ నీటి ద్వారా చెరువులను యుద్ధ ప్రాతిపదికన నింపాలని అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రణాళికబద్ధంగా మేజర్లకు నీటిని పంపిణీ చేసేలా పర్యవేక్షించాలన్నారు. చెరువులను నింపాలని సూచించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నీటి ఎద్దడి నివారణలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. నడి వేసవిలో చెరువులను నింపేందుకు దృష్టిసారించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తాగునీటి విడుదలపై ప్రకటన తప్ప ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ప్రజా అవసరాలను గుర్తించి వారికి సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# భూహక్కు చట్టం రద్దును స్వాగతిస్తున్నాం

గుంటూరు,తెలంగాణ ముచ్చట్లు : భూ హక్కు చట్టం రద్దును స్వాగతిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. గత ప్రభుత్వం మొండి వైఖరితో భూ హక్కు చట్టాన్ని తెచ్చిందన్నారు. ఉచిత ఇసుక వల్ల స్థానిక నాయకులు, మంత్రులు జోక్యం చేసుకుని చెడ్డ పేరు తెచుకోవద్దని సూచించారు. వైజాగ్ భీమిలిలో ఎర్రమట్టి దిబ్బలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# సేవా సంస్థల సేవలు అజరామరం

**-ప్రముఖ న్యాయవాది కృష్ణమూర్తి**





విజయవాడ,తెలంగాణ ముచ్చట్లు : జులై 15: తేజ ఆర్ట్స్ సాంస్కృతిక సేవా సంస్థ 24సంవత్సరాలుగా పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆంధ్ర జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుంకర కృష్ణమూర్తి అన్నారు. విజయవాడ లోని హనుమంతరాయ గ్రంధాలయంలో తేజ ఆర్ట్స్ 24వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సినిమా పాటల పోటీల అనంతరం మాట్లాడుతూ సేవా సంస్థ 24 ఏళ్లగా పలు కార్యక్రమాలు నిర్వహించడం సమాన్యమైన విషయం కాదన్నారు. శ్రమ, ఖర్చుతో కూడుకుదని, తేజ ఆర్ట్స్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించాల్సిన విషయమన్నారు.నడింపల్లి ఇందిరాదేవి స్మారక పాటల పోటీలు నిర్వహించి నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించడం సంస్థకే చెల్లిందన్నారు. తేజ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి రంగస్థల, సినీ నటుడు, గాయకులు సాంబశివరావు భుజస్కాందాలపై వేసుకుని కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించడం ఆయనకు కళల పట్ల ఉన్న జిజ్ఞాసే నన్నారు. మరో ముఖ్య అతిథి సీనియర్ పాత్రికేయులు, సినీ నటుడు నారగాని దుర్గా అజయబాబు మాట్లాడుతూ ఒక సేవా సంస్థ రెండు దశాబ్దాలు పైగా కార్యక్రమాలను నిర్వహించడం, మాతోటి నటుడు సాంబశివరావు పట్టుదలేనని అటువంటి వ్యక్తికి సహకరిస్తే మరిన్ని కార్యక్రమాలు చేస్తారని అన్నారు. టివి ఆర్టిస్ట్ శంకర్ చిరంజీవి, ఎన్. టి. ఆర్. పాటలకు, డైలాగ్స్ తో ప్రత్యేక ప్రదర్శన చేయడం పలువురిని ఆకర్షయించింది. తొలుత తేజ ఆర్ట్స్ మహిళా గౌరవాధ్యక్షురాలు తోడేటి అన్నపూర్ణ, కార్యదర్శి గి. ఎస్. కే. రాయులు జ్యోతి ప్రజ్వలన చేయగా హార్టీకల్చర్ అధికారి బాలాజికుమార్, తేజ ఆర్ట్స్ అధ్యక్షులు మూర్తిరాజు, ప్రధానకార్యదర్శి నారాయణరావు, ప్రసూనారాయన్, సునీల్, సత్యనారాయణ, ఉమ్మడి వెంకటేశ్వరరావు, తటవర్తి సూర్యనారాయణ, షేక్ షకీలా, సత్యప్రసాద్, బండారు నరసింహారావు, పిల్లా రామకృష్ణ,కోటేశ్వరి, బేతు రామమోహనరావు, పాల్గొన్నారు. అనంతరం సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ రమేష్ బాబు, మిరప మాధవి, నారగాని దుర్గా అజయబాబు తదితరులను ఘనంగా సత్కరించారు. జీ. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

# ప్రభుత్వపరంగా ఎస్టి కాలనీ లు అభివృద్ధి చేయాలి

**లయన్స్ క్లబ్ జిల్లా లీగల్ ఎయిడ్ కమిటీ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ**





మచిలీపట్నం,తెలంగాణ ముచ్చట్లు : క్షేత్రస్థాయిలో ఎస్టీ కాలనీలను అభివృద్ధి చేయాలని, ఎస్టీ పిల్లలను విద్యావంతులు తీర్చిదిద్దాలని లయన్స్ క్లబ్ జిల్లా లీగల్ ఎయిడ్ కమిటీ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ అన్నారు. మల్కా పట్నం మన కన్వెన్షన్ హాల్లో తన స్నేహితుడు బాజీ మరణం పురస్కరించుకుని స్నేహితులు గోరిపర్తి శ్రీధర్ మరియు ఖాన్ కలిసి 200 మంది యానాదులు చీరలు లుంగీలు టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి లంకిశెట్టి బాలాజీ, మున్సిపల్ కౌన్సిలర్ కోసూరి లక్ష్మీ నాంచారయ్య , నడకుదుటి అర్జున్ రావు ముఖ్యఅతిథిలుగా పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ, ఎస్టి కులస్తుల లో కనీసం పదో తరగతి పాస్ అయితే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలలో ఉద్యోగాలు సిద్ధంగా ఉన్నాయని పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు తెలియపరిచారు. ఎస్టీ. కాలనీలో అమాయకత్వంతో మందుకు గంజాయికి బానిస అవుతున్నారని వాటికి దూరంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని బాలాజీ అన్నారు. ప్రభుత్వపరంగా ఇచ్చేటువంటి అన్ని సదుపాయాలు ఉపయోగించుకుని వారి యొక్క జీవన సరళిని మెరుగుపరచుకోవాలని బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా గోరిపర్తిశ్రీధర్ మాట్లాడుతూ తమ ప్రాణ స్నేహితులు మరణం తమకు తీరని లోటు అని ప్రతి ఏడాది పేదలకు బట్టలు పంపిణీ చేయడం ద్వారా తమ స్నేహితుని స్మరించుకున్నట్టుగా వాళ్ళు తెలియజేశారు.

# కలిగిరమ్మ తల్లి సన్నిధిలో చెంచల బాబు యాదవ్



దుత్తలూరు, తెలంగాణ ముచ్చట్లు : కలిగిరి గ్రామంలో వెలసి ఉన్న కలిగిరిమ్మతల్లి బ్రహ్మోత్స వాల్లో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాజీ జడ్పీ చైర్మన్ పి చెంచల బాబు యాదవ్ పాల్గొ న్ని అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించి ఆలయ మర్యాదలతో ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహిం చారు.అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా చెంచల బాబు యాదవ్ మాట్లాడుతూ కలిగినమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కాకు మహేష్ యాదవ్ దుత్తలూరు మాజీ ఎంపీపీ రవీంద్రబాబు, సర్పంచి వెంగప్ప నాయుడు, ఓస మాల్యాద్రి, కే కొండలరావు ఎన్ సురేష్ ఉదయగిరి మండల మాజీ ఉపాధ్యక్షులు సి రమణయ్య యాదవ్,రమేష్ రెడ్డి,సుబ్బారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సినిమా న్యూస్



# వైట్ ఫ్రాక్ లో హీటెక్కించిన హాట్ బ్యూటీ!



బాలీవుడ్ లో ఎంతమంది అందగత్తులున్నా! త్రిప్తీ డిమ్రీ తర్వాత అన్నంత గా అమ్మడు ఫేమస్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఒకే ఒక్క హిట్...చిన్న రోల్ అయినా త్రిప్తిని తారా స్థాయికి తీసుకెళ్లింది యానిమల్. పాన్ ఇండియాలో అమ్మడి క్రేజ్ ఇప్పుడు మామూలుగా లేదు. ఒక్క హిట్ తో లైఫ్ టర్న్ అయిపోయింది. బాలీవుడ్ లో బిజీ నటీమణిగా మారిపోయింది. అప్పటి నుంచి నెట్టింట త్రిప్తి ఎలాంటి ఫోటో అప్ లోడ్ చేసినా హాట్ టాపిక్ గానే మారుతోంది. అమ్మడు మూములాగానే ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన బ్రాండ్ వేస్తుంది. అదే ఫాలోయింగ్ పీక్స్ లో ఉంటే ఇంకే రేంజ్ లో చెలరేగుతుందో చెప్పాల్సిన పనిలేదు. గత ఐదారు నెలలుగా త్రిప్తీ ఈ రకమైన యాంగిల్ లోనే నెట్టింట హాట్ టాపిక్ గా మారుతుంది. ఇన్ స్టా వేదికగా డిజైనర్ దుస్తుల్లో దూరిన ఫోటోల్ని వదులుతోంది. తనదైన మార్క్ ఎలివేషన్లతో ఆకట్టుకుంటోంది. తాజాగా అమ్మడు మరో స్టైలిస్ పిక్ తో వచ్చేసింది.ఇదిగో ఇక్కడిలా వైట్ కలర్ ఫ్రాక్ దుస్తుల్లో అమ్మడు ముస్తాబైన విధానానికి యువత ఫిదా అవుతుంది. నెక్ నుంచి హ్యాండ్స్ బాటమ్ ఒరకూ ఒకే డిజైన్ లో ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తుంది. డ్రెస్ మ్యాచింగ్ లో దుస్తుల్లో నూ తనదైన మార్క్ ఎలివేషన్ కి ఛాన్స్ ఇచ్చింది. అమ్మడి మ్యాకప్, హెయిర్ స్టైల్, ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది త్రిప్తీని మరింత అందంగా హైలైట్ చేసింది. ఇక త్రిప్తీ డిమ్రీ నటించిన బ్యాడ్ న్యూజ్ సినిమా రిలీజ్ కోసం ఎదురు చూస్తోంది. సినిమా ప్రమోషన్ లో చురుకుగా పాల్గొంటుంది. ఎక్కడికెళ్లినా త్రిప్తి అభిమానులు చూడటానికి గుమ్మి గూడుతున్నారు. అభిమా నుల ఆరాటం చూసి త్రిప్తి కూడా అంతే సంతోష పడుతోంది. ఏ నటికైనా కావాల్సింది ఈ రకమైన ఆదరణే కదా అంటూ సంతోషం వ్యక్తం చేసింది.

# ఒంపుసొంపుల వలలు విసిరిన మలైకా




మలైకా అరోరా తాజా విహార యాత్ర అగ్గి రాజేస్తోంది. గత కొద్ది రోజులుగా స్పెయిన్‌లోని మార్బెల్లాలో బీచ్ విహారయాత్ర నుండి వరుస బికినీ ఫోటోలతో సోషల్ మీడియాలో వేడిని పెంచుతోంది. బాలీవుడ్ బ్యూటీ మలైకా ప్రింటెడ్ బికినీలో తన టోన్డ్ ఫిజిక్‌ను ప్రదర్శిస్తున్న రసవత్తరమైన ఫోటోను ఇంతకుముందే మలైకా షేర్ చేసింది. మలైకా అరోరా తాజా విహార యాత్ర అగ్గి రాజేస్తోంది. గత కొద్ది రోజులుగా స్పెయిన్‌లోని మార్బెల్లాలో బీచ్ విహారయాత్ర నుండి వరుస బికినీ ఫోటోలతో సోషల్ మీడియాలో వేడిని పెంచుతోంది. బాలీవుడ్ బ్యూటీ మలైకా ప్రింటెడ్ బికినీలో తన టోన్డ్ ఫిజిక్‌ను ప్రదర్శిస్తున్న రసవత్తరమైన ఫోటోను ఇంతకుముందే మలైకా షేర్ చేసింది. ఆమె సొట్టబుగ్గల ఫోటో వైరల్‌గా మారి అభిమానులను ఉర్రూతలూగించింది. కొన్ని వరుస ఫోటోషూట్ల నుంచి మలైకా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. బీచ్‌లో ప్రింటెడ్ బికినీలో సహజమైన బ్లూ వాటర్ ని చూస్తున్న ఫోటోలు వైరల్ అయ్యాయి. తన ఫోటోపై %-%సర్ఫ్స్ అప్%-% స్టిక్కర్‌ను ఉంచింది. మలైకా తాజా హాట్ ఫోటో అభిమానులను ఊపిరి పీల్చుకోనివ్వని ట్రీటిచ్చాయి. ఇంతలోనే మలైకా పసుపు రంగు బికినీలో అదిరిపోయే ఫోజ్ ఇవ్వగా ఆ ఫోటో అంతర్జాలంలో ట్రెండింగ్ గా మారింది. ఇది కూడా స్పెయిన్ ట్రిప్ నుంచి వచ్చిన లేటెస్ట్ ఫోటో. మలైకా స్పూన్‌తో ఏదో సేవిస్తూ పసుపు రంగు బికినీలో స్పెషల్ గా కనిపిస్తోంది. బీచ్ ఎండ నుంచి రక్షణగా షేడ్స్ ని ధరించింది ఈ బ్యూటీ. అదిరిపోయే ఫోటోషూట్ తో మతులు చెడగొడుతోంది మలైకా అంటూ దీనికి కామెంట్లు వచ్చి పడుతున్నాయ్. మలైకా స్పెయిన్‌లో జాలీ సమయాన్ని ఆస్వాధిస్తున్నప్పటికీ తన వ్యక్తిగత జీవితం మీడియా హెడ్ లైన్స్ లోకొస్తూనే ఉంది. ఇటీవల నటుడు అర్జున్ కపూర్‌తో బ్రేకప్‌పై పుకార్లు హెడ్ లైన్స్ లో కొచ్చాయి. ఆ ఇద్దరూ ఒకరికొకరు కలవడం లేదు. వేడుకలు జరపడం లేదు. మలైకా నిగూఢమైన పోస్టుల్లో అర్థాలు వెతుకుతున్నారు. అర్జున్‌తో తన ఆన్-ఆఫ్ రిలేషన్ పై పుకార్లను సహించనని మలైకా ఆవేశంగా అనడంతో సందేహాలు రాజుకున్నాయి. మలైకా ఇటీవల ఎంతో భావోద్వేగంతో కనిపిస్తుండడాన్ని ప్రజలు గ్రహించారు. కొత్త జంటకు శుభాకాంక్షలు: తన వెకేషన్ అప్‌డేట్స్ అందిస్తూనే.. ఈ మధ్యలో మలైకా అనంత్ అంబానీ-రాధిక మర్చంట్‌ల వివాహానికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడానికి కొంత సమయం కేటాయించింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో నూతన వధూవరుల అందమైన ఫోటోను షేర్ చేస్తూ- %--%అనంత్ - రాధికల అందమైన కలయిక సెలబ్రేషన్ .. మీరు చేతులు కలిపి ఈ కొత్త అధ్యాయంలోకి అడుగుపెడుతున్నప్పుడు మీ ఇద్దరికీ ప్రపంచంలో అన్ని సంతోషాలు కలగాలని కోరుకుంటున్నాను%--% అని రాసింది.

# ఈ 'కిక్' ఇచ్చే పిల్లను గుర్తు పట్టారా..?



సినిమాల్లో నటించిన ముద్దుగుమ్మలు గతంలో కొన్నాళ్లకు కనుమరుగయ్యేవారు. కానీ ఇప్పుడు ఉన్న సోషల్ మీడియా కారణంగా వారు సినిమాలు చేయకున్నా కూడా సోషల్ మీడియా ద్వారా మంచి పాపులారిటీ సొంతం చేసుకునే విధంగా ఫోటోలను షేర్ చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు.రవితేజ హీరోగా నటించిన కిక్ సినిమాలో ఇలియానా హీరోయిన్ గా నటించిన విషయం తెల్సిందే. ఇలియానా కి చెల్లి పాత్ర లో ఆషికా బతిజా నటించింది. కిక్ ఇచ్చిన ఆ అమ్మాయి మళ్లీ పెద్దగా కనిపించలేదు. హీరోయిన్ స్థాయి అందాల ఫీచర్స్ ఉన్న ఆషికా కొన్ని కారణాల వల్ల సినిమాలను వదిలేసింది. గత కొన్నాళ్లుగా చదువు పై దృష్టి పెట్టింది. లండన్ లో ఉన్నత చదువులు చదివిన ఆషికా మళ్లీ మోడలింగ్ పై ఆసక్తితో అటుగా అడుగులు వేసింది. మోడలింగ్ లో రాణిస్తూ సోషల్ మీడియా లో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంది. తాజాగా ఈమె ఇన్ స్టా లో షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సోషల్ మీడియా ద్వారా మెల్ల మెల్లగా ఫాలోయింగ్ ను పెంచుకుంటున్న ఈ అమ్మడు అతి త్వరలోనే తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా నటిగా రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయంటూ ఆమె సన్నిహితుల ద్వారా తెలుస్తోంది.

# మంచు లక్ష్మి.. టాప్ అందాలతో కిల్లర్ లుక్



టాలీవుడ్‌లో నటిగా మంచు లక్ష్మి తనకంటూ ఒక ప్రత్యేకమైమ గుర్తింపును పొందారు. మంచు మోహన్ బాబు కుమార్తె అయిన మంచు లక్ష్మి, అనగనగా ఒక ధీరుడు సినిమాలో ఐరెంద్రీ అనే పవర్‌ఫుల్ విలన్ పాత్రతో తెలుగు తెరపైకి అడుగుపెట్టింది. ఈ పాత్రలో ఆమె నటన విమర్శకుల ప్రశంసలు అందుకున్నా, సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. తెలుగులో కంటే ముందే, మంచు లక్ష్మి పలు హాలీవుడ్ టెలివిజన్ సిరీస్‌లలో, హాలీవుడ్ సినిమాలలో కూడా తన ప్రతిభను చూపించింది. అక్కడే తన కెరీర్‌ను కొనసాగించాలని మొదట ప్రయత్నించింది. అయితే, తెలుగులో నిర్మాతగా మరియు ఫిమేల్ సెంట్రిక్ కథలతో హీరోయిన్‌గా ఆమెకు మంచి అవకాశాలు వచ్చాయి. అలాగే, టెలివిజన్ షోలు హోస్ట్‌గా కూడా మంచు లక్ష్మి తన మార్కును చూపించింది. ఆ మధ్య మోహన్ లాల్ హీరోగా నటించిన మాన్ స్టర్ సినిమాలో, ఆమె మలయాళంలో పవర్‌ఫుల్ విలన్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం, ఒక యాక్షన్ థ్రిల్లర్ మూవీలో పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నట్లు సమాచారం.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com